# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...






సంపుటి : 2 సంచిక : 308 ఆదివారం 30 జూన్ 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## బీజేపీలో కనిపించని జోష్?

- ఆపరేషన్ ఆకర్ష్‌తో దూకుడు పెంచిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది కాంగ్రెస్
- తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ?
- కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ?
- కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..?
- మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారధి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది.

హైదరాబాద్

రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా డ్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ?తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారధి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డికి జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జిగా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్ట్రానికి దూరంగా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని - మిగతా3లో

## హెరిటేజ్ సిటీగా వరంగల్



- ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలి
- భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలి
- నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలి
- హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి

వరంగల్

హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షిస్తున్నారు. సీఎస్‌తో పాటు డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి - మిగతా3లో



## బీజేపీకి సమయం ఆసన్నమైంది

- రాష్ట్రంలో బీజేపీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోతుంది
- తమపై కుట్ర పన్నిన వారికి తగిన విధంగా సమాధానం చెబుదాం
- తన మద్దతుదారులకు మాజీ సీఎం హేమంత్ సొరెన్ పిలుపు
- భారతదేశంలో సామాజిక నిర్మాణాన్ని నాశనం చేసేందుకు బీజేపీ ప్రయత్నించింది

## కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు భారీగా ఆలయానికి తరలివచ్చిన స్థానికులు
- ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో వారాహి అమ్మవారి దీక్షను చేపట్టిన పవన్ కల్యాణ్
- 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్న ఏపీ డిప్యూటీ సీఎం

కొండగట్టు

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు స్థానికులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ - మిగతా3లో

## భద్రాచలం-ఏటూరు నాగారం 4 లైన్ హైవేకు ప్రతిపాదనలు చేశాం



- విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడి
- ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేసినట్లు వెల్లడి
- భద్రాచలం పట్టణంలో కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించిందన్న మంత్రి

హైదరాబాద్

భద్రాచలం-ఏటూరు నాగారం 4 వరుసల హైవేకు ప్రతిపాదనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తున్నందున బైపాస్ రోడ్డు - మిగతా3లో

## మోదీని, బీజేపీని ఓడించాలని అంతర్జాతీయ శక్తుల కుట్ర

- సికింద్రాబాద్ పరిధిలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయని ఆగ్రహం
- నాంపల్లిలో కాంగ్రెస్ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపణ
- నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని వ్యాఖ్య



సికింద్రాబాద్

సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీని, బీజేపీని ఓడించాలని దేశవ్యాప్తంగా అంతర్జాతీయ శక్తులు కుట్రలు పన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ విజయం కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ వ్యతిరేక శక్తులు - మిగతా3లో

# బీజేపీకి సమయం ఆసన్నమైంది



రాంచీ : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోతుందని ఝార్ఖండ్ ముక్తి మోర్చ నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్ జోస్యం చెప్పారు. శనివారం ఝార?ండ్ రాజధాని రాంచీలో తన పార్టీ మద్దతుదారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ సీఎం హేమంత్ సోరెన్ మాట్లాడుతూ.. తమపై కుట్ర పన్నిన వారికి తగిన విధంగా సమాధానం చెబుదామని తన మద్దతుదారులకు ఆయన పిలుపు నిచ్చారు. బీజేపీని శవపేటికలో పెట్టి.. పుడ్చి పెట్టే సమయం ఆసన్నమైందన్నారు. భారతదేశంలో సామాజిక నిర్మాణాన్ని నాశనం చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందన్నారు. ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనించారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అయితే ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ పగటి కలలు కంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని అదివాసీ ముఖ్యమంత్రులను రబ్బర్ స్టాంపులుగా మార్చిందని ఆయన మండిపడ్డారు. ఝార?ండ్ అసెంబ్లీకి ఎన్నికలు అనుకున్న సమయం కంటే ముందే నిర్వహించనున్నారని చెప్పారు. అందుకు సంబంధించిన సమాచారం తన వద్ద ఉందని ఆయన పేర్కొన్నారు. అందుకు తాము సిద్దంగా ఉన్నామని హేమంత్ సోరెన్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మనీ లాండరింగ్ కేసులో బీర్సా ముండా జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కొన్ని గంటలకే హేమంత్ సోరెన్ ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఆ రాష్ట్రంలో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు ఈ ఏడాది జనవరి 5వ తేదీన భూ కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో జేఎంఎం నేత, మాజీ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. దీంతో దాదాపు 5 నెలలుగా ఆయన బిర్సా ముండా జైల్లో ఉన్నారు. ఆ క్రమంలో పలుమార్లు తనకు మధ్యంతర బెయిల్ మంజురు చేయాలంటూ పలు కోర్టులను ఆయన ఆశ్రయించారు. కానీ ఆయనకు బెయిల్ మాత్రం లభించలేదు. అయితే ఝార్ఖండ్ హైకోర్ట్ హేమంత్ సోరెన్‌కు శుక్రవారం ఉదయం బెయిల్ మంజూరు చేసింది. దీంతో నిన్న ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఇంకోవైపు ఝార?ండ్‌లో మొత్తం 18 లోక్‌సభ స్థానాలున్నాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలుచుకోంది. సోరెన్ పార్టీ జేఎంఎం మూడు ఎంపీ స్థానాలు, కాంగ్రెస్ రెండు, ఏజేఎస్‌యూ ఒక్క ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. ఇక ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరలో హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతోపాటు జరగనున్న సంగతి తెలిసిందే.

## ట్యాంకర్ నుంచి గ్యాస్ లీక్..
## 8 మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు



తిరువనంతపురం: ఒక ట్యాంకర్ నుంచి గ్యాస్ లీక్ అయ్యింది. దీంతో 8 మంది నర్సింగ్ విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మెడికల్ కాలేజీ ఆసుపత్రికి వారిని తరలించి చికిత్స అందిస్తున్నారు. రసాయనాలున్న ఆ ట్యాంకర్‌ను జనాలకు దూరంగా తరలించారు. కేరళలోని కన్నూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం సాయంత్రం కర్ణాటక నుంచి కేరళలోని ఎర్నాకులం వెళ్తున్న ట్యాంకర్ లారీ నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీకైంది. రామాపురంలో ఆ ట్యాంకర్‌ను నిలుపడంతో ఆ ప్రాంతంలోని నర్సింగ్ కాలేజీకి చెందిన 8 మంది విద్యార్థులు అస్వస్థత చెందారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. దీంతో పరియారం మెడికల్ కాలేజీ ఆసుప్రతి, పజయంగడి ఆసుపత్రికి వారిని తరలించి చికిత్స అందించారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ఆ ట్యాంకర్ వద్దకు చేరుకున్నారు. కంటైనర్ వెనుక వాల్వ్‌లో లీకేజీని గుర్తించారు. అయితే గ్యాస్ లీక్‌ను పూర్తిగా అరికట్టలేకపోయారు. దీంతో ఆ వాహనాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ట్యాంకర్‌లోని గ్యాస్‌ను మరో ట్యాంకర్‌లోకి తరలించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనారోగ్యానికి గురైన నర్సింగ్ విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు.

## కేరళలో అధికార సీపీఎంపై
## హవాలా లావాదేవీ ఆరోపణలు




### పార్టీ భూమి, బ్యాంకు డిపాజిట్లు ఈడీ జప్తు..!

కేరళలో అధికార సీపీఐ (ఎం)కు చెందిన భూమి, బ్యాంకు డిపాజిట్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. కరువాన్నూర్ సర్వీస్ కోఆపరేటివ్ బ్యాంకు కుంభకోణంలో హవాలా లావాదేవీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సీపీఐ (ఎం) భూమి, బ్యాంకు డిపాజిట్లు జప్తు చేశామని ఈడీ వర్గాలు తెలిపాయి. కానీ తాము హవాలా లావాదేవీలకు పాల్పడలేదని, తప్పు చేయలేదని సీపీఐ (ఎం) వాదిస్తోంది. సీపీఐ (ఎం) ఆస్తులను హవాలా లావాదేవీల నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద జప్తు చేశామని ఈడీ వర్గాలు తెలిపాయి. త్రిసూర్ జిల్లాలో రూ.10 లక్షల విలువైన భూమి, సీపీఎంకు చెందిన ఐదు గుర్తు తెలియని రూ.63 లక్షల బ్యాంకు డిపాజిట్లను జప్తు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలను సీపీఐ (ఎం) తిరస్కరించింది. కరువన్నూర్ బ్యాంకు కుంభకోణంపై ఈడీ దర్యాప్తు విషయమై రాజకీయంగా పోరాడతామని సీపీఎం కేరళ రాష్ట్ర కార్యదర్శి ఎంవీ గోవిందన్ తెలిపారు. రాజకీయ కారణాల రీత్యా విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం ఈడీకి అలవాటుగా మారిందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థ తమకు వ్యతిరేకంగా సాక్షాధారాలు సేకరించడంలో విఫలమైందన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు..



ఢిల్లీ: భారీ వర్షాల కారణంగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కూలిన ఘటనపై ప్రతిపక్షాలు అనవసర ఆరోపణలు చేస్తున్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు విమర్శించారు. ఈ ఘటనతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. "విమానాశ్రయ టెర్మినల్ కూలిన ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. ఇది నాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. వారు అసత్యాలు ప్రచారం ప్రచారం చేస్తున్నారు. కూలిన భవనం 15 ఏళ్ల క్రితం అంటే 2009లో ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన టెర్మినల్ వేరు. ఇలాంటి ఫేక్ న్యూస్‌లు ప్రచారం చేయడం సరికాదు" అని రామ్మోహన్ పేర్కొన్నారు. పైకప్పు కూలిన ఘటనపై తాను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నానని ఎక్స్‌లో వెల్లడించారు. టెర్మినల్ వన్ వద్ద ఉన్న ప్రయాణీకులందరికీ సహాయం వెంటనే అందించాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. ఘటనలో ఒకరు చనిపోగా.. మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించారు.

**ఖర్గే ఏమన్నాయంటే..**

విమానాశ్రయ టర్మినల్ కూలిన ఘటనపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మాట్లాడుతూ.. "గత పదేళ్లలో మోదీ పాలనలో దేశంలో జరిగిన నాసిరకం పనులకు తాజాగా జరిగిన ఘటనలు నిదర్శనం. అయోధ్యలో నీటి లీకేజ్, విమానాశ్రయం కూలిపోవడం తదితర సమస్యలన్నీ నాసిరకం పనుల వల్లే జరిగాయి. 2023 - 24లలో డబుల్ ఇంజిన్ సర్కార్ నిర్మించిన 13 కొత్త వంతెనలు కూలిపోయాయి. గుజరాత్‌లో మోర్బీ బ్రిడ్జి కూలింది. అయోధ్యలో కొత్త రోడ్లు అధ్వానంగా మారాయి. ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్ రోడ్డులో పగుళ్లు వచ్చాయి. ఇదంతా మోదీ ప్రభుత్త నిర్లక్ష్యం వల్ల జరిగినవే" అని ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోదీకి నితీశ్ భారీ ట్విస్ట్..
# అదివ్వకపోతే ఇక అంతే!



పట్నా: ఏపీలో అత్యధిక ఎంపీ సీట్లు సాధించిన టీడీపీ, ఇటు బిహార్‌లో గణనీయ సంఖ్యలో ఎంపీ స్థానాలు గెలుచుకున్న జేడీయూ సాయంతో మూడోసారి ఎన్డీయే పగ్గాలు చేపట్టింది. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు, బిహార్ సీఎం నితీశ్ కుమార్(%జవీ చీశ్‌అంష్ర ఖబఝితీ%) ప్రధాని మోదీ ముందు పెద్ద కోరికలే కోరే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చలు జరిగాయి. వీటిని నిజం చేస్తూ నితీశ్ కుమార్.. మోదీ ముందు భారీ డిమాండ్ ఉంచారు. అదే ప్రత్యేక హోదా. ఏపీలాగే ఎన్నో ఏళ్ల నుంచి బిహార్ కూడా కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక హోదా అడుగుతోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో తాము కీలకంగా ఉన్నామని భావిస్తున్న జేడీయూ ఇదే అదనుగా భావిస్తూ ప్రత్యేక హోదా అంశాన్ని మళ్లీ తెరపైకి తెస్తోంది. బిహార్‌కు ప్రత్యేక హోదా (%ూజూవషఱుశ్రీ ర్ఘబం%) ఇవ్వాలని సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్ యునైటెడ్ (జేడీయూ) డిమాండ్ చేసింది. హోదా లేకుంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని కోరింది. ఎన్డీయేలో భాగస్వామ్యంగా ఉన్న ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. తీర్మానంలో రాష్ట్రం ఆర్థికంగా, అభివృద్ధిలో వెనుకబడి ఉండటాన్ని ప్రస్తావించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా అవసరమని, దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్‌ను నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతోపాటు ఈ మధ్యే రిజర్వేషన్లను 65 శాతానికి పెంచిన కోటాను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయ పరిశీలన, రక్షణ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో రిజర్వేషన్ కోటాను చేర్చాలని జేడీయూ ప్రతిపాదించింది. అలాగే ఈ కోటాను నిరంతరాయంగా అమలు చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చింది. ఇదే సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం సంజయ్ ఝాను నియమించారు. నితీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కోర్ మీటింగ్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇవాళ జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో రెండు ముఖ్యమైన ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. అవి ఒకటి సంజయ్ ఝా నియామకం. రెండు జేడీయూ.. ఎన్డీయే కూటమిలోనే కొనసాగడం. ఈ నిర్ణయాలకు సభ్యులు ఆమోదం తెలిపారు.

## కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై పీయూసీఎల్ లేఖ..



కేంద్రం తీసుకువచ్చిన క్రిమినల్ చట్టాలు జూలై ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. బ్రిటిష్ కాలం నాటి చట్టాల స్థానంలో కేంద్రం కొత్తగా చట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. కేంద్రం నిర్ణయంతో ఇండియన్ పీనల్ కోడ్ కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష భారతీయ సాక్ష్య అధినియమ్ అమలులోకి రాబోతున్నాయి. అయితే, ఈ కొత్త చట్టాల అమలును వాయిదా వేయాలని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌కు శనివారం లేఖ రాసింది. కొత్త చట్టాల తీరుతెన్నులు, కొత్త చట్టాల అసవరం, కొత్త చట్టాలు ప్రవేశపెట్టేందుకు అవకాశాలు తదితర అంశాలపై ముందు జాతీయ స్థాయిలో చర్చ జరగాలని చెప్పింది. అయితే, ఎంతో విస్తృతంగా చర్చించి ఈ చట్టాలను తీసుకువచ్చామని.. సభలో చర్చల సందర్భంగా అనేకమంది విపక్ష ఎంపీలను సస్పెండ్ చేశామని న్యాయశాఖ మంత్రి ఇటీవల చెప్పిన విషయాన్ని ప్రస్తావించింది. విపక్ష ఎంపీలను సస్పెండ్ చేయడం ఆ చట్టాలపై వివరణాత్మక చర్చ జరగలేదన్న విషయాన్ని ఎత్తిచూపుతోందని పీయూసీఎల్ లేఖలో పేర్కొంది. క్రిమినల్ న్యాయవాదులు, న్యాయ వ్యవస్థలు, న్యాయాధికారులు, సాధారణ పౌరుల నుంచి అభిప్రాయాలను స్వీకరించలేదన్న విషయం అర్థమవుతోందని చెప్పింది.

## నీట్ వ్యవహారం... సీబీఐ దూకుడు

పాట్నా : నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం.. యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. పరీక్షలు నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మీద విమర్శలు వెల్లువెత్తాయి. తమ పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తుంటే.. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వాన్ని దుయ్యబడుతున్నాయి. దీనిపై పార్లమెంట్ లోనూ చర్చ జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.. సంచలనంగా మారిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్న సీబీఐ.. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసింది.. తాజాగా.. నీట్ యూజీ పేపర్‌లీక్ కేసులో జార్ఖండ్ జర్నలిస్ట్ ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు.. శనివారం జమాలుద్దీన్ అన్సారీని అరెస్ట్ చేసిన అఃఎ అధికారులు అతన్ని విచారిస్తున్నారు. శుక్రవారం ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో ప్రిన్సిపల్, వైస్‌ప్రిన్సిపల్‌ను అరెస్టు చేసిన తర్వాత.. జర్నలిస్ట్ ను అదుపులోకి తీసుకున్నారు. హజారీబాగ్ నగరంలో నీట్ పరీక్ష నిర్వహణకు స్థానిక ఒయాసిస్ స్కూల్ ప్రిన్సిపల్ ఎహ్సానుల్ హక్ సమన్వయకర్తగా వ్యవహరించారు. వైస్‌ప్రిన్సిపల్ ఇంతియాజ్ ఆలం ఎన్‌టీఏ అబ్జర్వర్, ఒయాసిస్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రం సమన్వయకర్తగా వ్యవహరించారని.. అధికారులు వెల్లడించారు. వారిద్దరిని పూర్తిస్థాయిలో ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేశారు. ఇదే కేసులో జిల్లాకు చెందిన మరో అయిదుగురిని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఈ తరుణంలో వారు ఇచ్చిన వివరాల ఆధారంగా.. జార్ఖండ్ జర్నలిస్ట్ జమాలుద్దీన్ అన్సారీని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.కేసులో ఇప్పటికే అరెస్టైన హజారీబాగ్ స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ ఈ ఇద్దరు నిందితులకు జర్నలిస్ట్ జమూలుద్దీన్ సహకరించాడని అఃఎ పేర్కొంది.. నీట్ పేపర్ లీకేజీకి సంబంధించి గుజరాత్‌లోని ఏడు చోట్ల అఃఎ సోదాలు నిర్వహించింది.. ఆనంద్, ఖేడా, అహ్మదాబాద్, గోద్రా జిల్లాల్లో తనిఖీలు చేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో ఇప్పటివరకూ 6 ఈఎఫ్‌ల నమోదుచేశారు.కాగా.. జూన్ 27న ఈ కేసులో సీబీఐ తొలి అరెస్టు చేసింది . పాట్నాకు చెందిన ఇద్దరు అరెస్టయిన నిందితులు అశుతోష్ కుమార్, మనీష్ కుమార్ ను అరెస్టు చేశారు. పరీక్షకు హాజరైన వారిలో కొందరికి లీక్ అయిన నీట్ ప్రశ్నపత్రం, సమాధానాల కీలను ఇచ్చినట్లు తేలడంతో వారిని అరెస్టు చేశారు. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి అప్పగిస్తామని విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించిన ఒక రోజు తర్వాత జూన్ 23న సీబీఐ ఎఫ్ఐఆర్ ను నమోదుచేసింది.

## రీల్‌లో పన్ను విరిగిన వ్యక్తి..
## మిస్సింగ్ సోదరుడ్ని 18 ఏళ్ల తర్వాత కలిసిన సోదరి



లక్నో: సోషల్ మీడియా రీల్‌లో పన్ను విరిగిన వ్యక్తిని ఒక మహిళ గమనించింది. చిన్నప్పుడు ఇంటి నుంచి వెళ్లిన సోదరుడిగా అనుమానించింది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంప్రదించి వివరాలు తెలుసుకుంది. దీంతో తోబుట్టువులైన వారిద్దరూ 18 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. (%ాఱఅఎశ్రీఱఅస్త్రం =వబఅత్‌వ%) సినిమా కథను తలపించేలా ఉన్న ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాలో జరిగింది. ఫతేపూర్‌లోని ఇనాయత్‌పూర్ గ్రామానికి చెందిన బాల గోవింద్ 2006లో పని కోసం ఇంటిని వీడి ముంబై వెళ్లాడు. ఒక రోజు అక్కడ అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఇంటికి తిరిగి వచ్చేందుకు రైలు ఎక్కాడు. అయితే ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌కు బదులు రాజస్థాన్ రాజధాని జైపూర్‌కు చేరుకున్నాడు. కాగా, అనారోగ్యంతో ఉన్న గోవింద్‌కు రైల్వే స్టేషన్‌లో ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత అతడి ఫ్యాక్టరీలో ఉద్యోగం ఇచ్చాడు. దీంతో జైపూర్‌లో స్థిరపడిన గోవింద్ తన కుటుంబ సభ్యులు, స్నేహితులను మరిచిపోయాడు. ఈశ్వర్ దేవిని పెళ్లి చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరోవైపు గోవింద్ తరచుగా ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ పోస్ట్ చేస్తుంటాడు. జైపూర్‌లోని పలు ప్రాంతాలను సందర్శించి రీల్స్ చేసేవాడు. అతడి ఒక రీల్‌ను రాజకుమారి అనే మహిళ చూసింది. అతడి విరిగిన పంటిని ఆమె గమనించింది. మరిన్ని రీల్స్ పరిశీలించిన రాజకుమారి చిన్నప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయిన సోదరుడు గోవింద్‌గా అనుమానించింది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అతడ్ని సంప్రదించి వివరాలు అడిగింది. దీంతో వారిద్దరూ తోబుట్టువులని తెలుసుకున్నారు. కాగా, గోవింద్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాజకుమారి సొంత గ్రామానికి తిరిగి రావాలని కోరింది. జూన్ 20న అతడు ఆ గ్రామానికి చేరుకున్నాడు. దీంతో తోబుట్టువులైన వారిద్దరూ 18 ఏళ్ల తర్వాత స్వయంగా కలుసుకున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## కేజ్రీకి మరో షాక్.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు 3 రోజుల సీబీఐ కస్టడీ శనివారం పూర్తయింది. కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు.. కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరు పరిచారు. విచారించిన రౌస్ అవెన్యూ కోర్టు కేజ్రీకి మరో 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తీర్పు వెలువరించింది. జులై 12 వరకు ఆయన రిమాండ్‌లో ఉండనున్నారు. కోర్టు తీర్పుతో కేజ్రీకి, ఆమ్ ఆద్మీ పార్టీకి షాక్ తగిలినట్టైంది. కేజ్రీవాల్‌ని మరి కాసేపట్లో తీహార్ జైలుకు తరలించనున్నారు.

**ఆప్ నిరసనలు..**

అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా శనివారం ఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగానినాదాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్‌కి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

## బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద 'ఆప్' ఆందోళన

న్యూఢిల్లీ : ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను వెంటనే జైలు నుంచి విడుదల చేయాలని బీజేపీని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది. అందుకోసం శనివారం న్యూఢిల్లీలోని దిన్ దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయం ఎదుట ఆప్ పార్టీ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. ఆ క్రమంలో బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశాయి. అలాగే కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగం, నియంత పాలన అంతం.. కోసం అంటూ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా ప్లకార్డులను ప్రదర్శించాయి. మరోవైపు బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద అనుమతి లేదంటూ ఆప్ పార్టీకి చెందిన ఆందోళనకారులను పోలీసులు నిలిపివేసే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో స్థానికంగా కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంకోవైపు కేజ్రీవాల్‌ను జైల్లోనే ఉంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తుందని.. అందుకు అనుగుణంగా ఈడీ, సీబీఐ పరస్పరం సహకరించుకొంటున్నాయని ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సౌరబ్ ఈ రోజు ఉదయం ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా ఆమ్ ఆద్మీ పార్టీ దేశవ్యాప్తంగా తన గొంతు వినిపిస్తుందని ఆయన స్పష్టం చేశారు. తీహార్ జైల్లో ఉన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఆ పార్టీ ఇటీవల పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.

# కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి రోడ్డుమార్గంలో శనివారం ఉదయం ఆయన కొండగట్టుకు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయనకు దారి పొడవునా అభిమానులు ఘనస్వాగతం పలుకుతున్నారు. ముందుగా హైదరాబాద్ శివారులోని తుర్కపల్లిలో పవన్ కల్యాణ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు.

తుర్కపల్లి నుంచి బయల్దేరిన తర్వాత సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి వద్ద కూడా జనసేన అధినేతకు ఘన స్వాగతం లభించింది. అక్కడ పవన్ కల్యాణ్‌ను గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన వీరఖడ్గంతో ఆయన ఫొటోలకు పోజులిచ్చారు. అనంతరం అభిమానులకు అభివాదం చేసుకుంటూ కొండగట్టుకు బయల్దేరి వచ్చారు. ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో పవన్ కల్యాణ్ వారాహి అమ్మవారి దీక్షను చేపట్టారు. 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్నారు. ఈ క్రమంలోనే తమ ఇలవేల్పు అయిన కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా, గత ఏడాది ఎన్నికలకు ముందు ప్రచారం మొదలుపెట్టిన పవన్ కల్యాణ్.. తన





వారాహి ప్రచార రథానికి కొండగట్టులోనే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం వారాహి విజయయాత్రను నిర్వహించారు.

## జస్టిస్ నర్సింహారెడ్డికి మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి లేఖ

**నిబంధనలకు లోబడి ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసినట్లు వెల్లడి**

**తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడిందని వెల్లడి**

**ఒక అంశంపై విచారిస్తే అందరినీ విచారించాలన్న జగదీశ్ రెడ్డి**

విద్యుత్ కొనుగోళ్లపై విచారణ జరుపుతున్న జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి శనివారం లేఖ రాశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో నాటి రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. 2003లో కేంద్ర ప్రభుత్వ విద్యుత్ చట్టం ప్రకారం పీజీసీఐఎల్ నిబంధనలకు లోబడి ఒప్పందాలు జరిగినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి ఇది దోహదపడిందే కానీ నష్టం జరగలేదని వివరించారు. నాడు ఉన్న చట్టాలకు, నిబంధనలకు లోబడే భద్రాద్రి విద్యుత్ కేంద్రాన్ని సబ్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించినట్లు తెలిపారు. అతి తక్కువ కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని బీహెచ్ఈఎల్ ముందుకు రావడంతో కొత్తగూడెంలో 800 మెగావాట్ల ప్రాజెక్టు, మణుగూరులో నాలుగు 270 మెగావాట్ల ప్రాజెక్టుల నిర్మాణం ఆ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. రైతులకు 24 గంటల విద్యుత్, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నల్గొండ జిల్లా దామరచర్లలో 4 వేల మెగావాట్ల అల్ట్రా మెగా పవర్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఒక అంశంపై విచారణ జరిగినప్పుడు ఒప్పందాల్లో భాగస్వాములైన వారందరినీ విచారించాలన్నారు. కానీ కొంతమందిని మాత్రమే విచారించి మీడియా సమావేశంలో మాట్లాడటం బాధాకరమన్నారు. ఇలా చేయడం ద్వారా, తమ రాజకీయ ప్రత్యర్థులు కక్షపూరితంగా చేసిన నిరాధార, అర్ధరహిత ఆరోపణలకు ఊతమిచ్చినట్లే అవుతుందన్నారు.

## మోదీని, బీజేపీని ఓడించాలని అంతర్జాతీయ శక్తుల కుట్ర




-మొదటిపేజీ తరువాయి

ఏకమయ్యాయని కాంగ్రెస్, మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. జూబ్లీహిల్స్, నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకి మెజార్టీ రాలేదన్నారు. నాంపల్లిలో కాంగ్రెస్ పార్టీ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపించారు. అందుకే, నాంపల్లిలో కాంగ్రెస్ ప్రచారమే నిర్వహించలేదన్నారు. నాంపల్లిలో బీజేపీకి ఏకంగా 62 వేల ఓట్లు తగ్గాయని... అయినప్పటికీ ప్రజామద్దతుతో భారీ విజయం సాధించామన్నారు. ప్రధాని మోదీని ప్రపంచ దేశాధినేతలు ఆదరిస్తున్నారన్నారు. వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో దేశ ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారన్నారు. నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది తామే అన్నారు.

## భద్రాచలం-ఏటూరు నాగారం 4 లైన్ హైవేకు ప్రతిపాదనలు చేశాం

-మొదటిపేజీ తరువాయి



నిర్మించాలని కోరినట్లు చెప్పారు. ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.180 కోట్లు కేటాయించలేకపోవడంతో రింగ్ రోడ్డు పక్కన పడిందన్నారు. భద్రాచలం పట్టణంలోనూ కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించిందన్నారు. జగ్గయ్యపేట నుంచి వైరా, తల్లాడ మీదుగా కొత్తగూడెం వరకు 4 లైన్ల హైవేకు ప్రతిపాదనలు పంపించామన్నారు.

# బీజేపీలో కనిపించని జోష్?

-మొదటిపేజీ తరువాయి

మరికొందరు గుర్తు చేస్తున్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని భావిస్తున్న కాషాయ దళానికి పార్టీలో నెలకొన్న స్తబ్ధత కొంత ఇబ్బందికరంగా మారింది. పార్టీ అధిష్టానం త్వరితగతిన నిర్ణయం ప్రకటిస్తే, లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటవచ్చని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకునేపనిలో పడింది. ఈ సందర్భంలో బీజేపీ ఏం చేయబోతుంది..? ఆపరేషన్ ఆకర్ష్ చేపడతారా ? లేదా ? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.స్థానిక సంస్థల ఎన్నికల నాటికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నా యంగా బీఆర్ఎస్ స్థానంలో నిలబడాలని బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. బీజేపీ పెట్టుకున్న టార్గెట్ అచీవ్ చేయడానికి ఇది క్లిష్ట సమయమనే చెప్పవచ్చు. లోక్ సభ ఎన్నికల్లో వచ్చిన 35 శాతం ఓట్లను కాపాడుకోవడం బీజేపీ ముందున్న సవాల్ . పార్టీని రాష్ట్రంలో మరింత బలోపేతం చేయడానికి బీజేపీ సిద్ధాంతాలు, మోదీ నాయకత్వంపై నమ్మకమున్న వారు పార్టీలోకి వస్తే స్వాగతిస్తామని ఇప్పటికే రాష్ట్ర నేతలు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఐదారుగురు బీజేపీలోకి వస్తారని జోరుగా ప్రచారం కూడా సాగుతోంది. అయితే బీజేపీ ఫోకస్ మాత్రం ఇప్పుడు ఆపరేషన్ ఆకర్ష్ మీద లేదనే చెప్పాలి. కొత్త అధ్యక్షుడు వచ్చాక ఆయన చూసుకుంటారులే అన్నట్లు మిగతా నేతలు ఉన్నారు.కాంగ్రెస్‌లో చేరలేని పరిస్థితి ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు కాషాయ జెండా వైపు చూస్తున్నారు. ప్రజాప్రతినిధులు బీజేపీలో చేరాలంటే మాత్రం వారికి ఓ కండిషన్ అడ్డు వస్తోంది. ఎమ్మెల్యేలు బీజేపీలోకి రావాలంటే రాజీనామా చేసి రావాలనేది పార్టీ కండిషన్. గతంలో కమలం పార్టీలో చేరిన వారంతా అలానే వచ్చి బై ఎలక్షన్ ఎదుర్కొన్నవారే. మరీ ఇప్పుడు ఆ కండిషన్ కు కాస్త బ్రేక్ ఇస్తుందా లేక రాజీనామా చేసి రావాల్సిందే అంటుందా అన్న ప్రశ్న కూడా బీజేపీ వైపు చూసే నేతలను సందిగ్ధంలో పడేసింది. బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్ ను ఎలా చూస్తుందో వేచి చూడాలి..!

# కాంగ్రెస్ ఖాతాలోకి నల్గొండ డీసీసీబీ



**నల్గొండ :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. డీసీసీబీ ఛైర్మన్ గొంగడి మహేందరరెడ్డిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో ఆయన పదవి కోల్పోవడంతోపాటు డీసీసీబీ ఛైర్మన్ వ్యవహారంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ పార్టీకి చెందిన వారికి ముఖ్య పదవులను కట్టేబట్టే ఆలోచనల్లో ఆ పార్టీ నేతలు అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 11 మంది ఎమ్మెల్యేలు గెలుచుకున్న కాంగ్రెస్.. డీసీసీబీ పీఠంపై కన్నేసింది. 2021 ఫిబ్రవరిలో జరిగిన నసహకార సంఘాల ఎన్నికల్లో గెలిచి ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు (డిసిసిబి) ఛైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్?గా గొంగిడి మహేందర్ రెడ్డి ఎన్నికయ్యారు.డీసీసీబీలో మొత్తం 21 మంది డైరెక్టర్లు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 19 మందే ఉన్నారు. రిజర్వేషన్ల సభ్యులు లేకపోవడంతో మరో ఇద్దరిని నామినేట్ చేయలేదు. 19 మంది డైరెక్టర్లలో 18 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే. మునుగోడు పీఏసీఎస్ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెందిన డైరెక్టర్. ఈ పదవిని తన అనుచరుడికి కట్టబెట్టాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భావించారు. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక 9 మంది డిసిసిబి డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీబీని తన ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్ పావులు కదిపింది. దీంతో ఈనెల 10వ తేదీన ఛైర్మన్ మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి 14 మంది డైరెక్టర్లు నోటీసులు ఇచ్చారు.డీసీసీబీ ఛైర్మన్ పదవిని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆశిస్తున్నారు. 19 మందిలో 15 మంది డైరెక్టర్ల మద్దతు కూడగట్టిన శ్రీనివాస్ రెడ్డి క్యాంపుకు తీసుకెళ్లారు. డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించారు. 14 మంది డైరెక్టర్లు క్యాంపు నుంచి నేరుగా కార్యాలయానికి వచ్చారు. అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్?కు ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డితో పాటు మరో ముగ్గురు బిఆర్ఎస్ డైరెక్టర్లు సమావేశానికి హాజరు కాలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా పదిమంది కాంగ్రెస్ డైరెక్టర్లతో పాటు బీఆర్ఎస్?కు చెందిన ఐదుగురు డైరెక్టర్లు కూడా మద్దతు ఇచ్చారు. దీంతో ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆయన డీసీసీబీ ఛైర్మన్ పదవిని కోల్పోయారు. ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో తాత్కాలిక ఛైర్మన్?గా బాధ్యతలను వైస్ ఛైర్మన్ ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి చేపట్టారు.డీసీసీబీ నూతన ఛైర్మన్ ఎన్నికను జూన్ 1న నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఛైర్మన్ రేసులో ఉన్నారు. కుంభం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో 15 మంది డైరెక్టర్లను 17 రోజులుగా క్యాంపు నిర్వహించి నేరుగా ఓటింగ్ పిలుచుకుని వచ్చారు. జూలై 1న జరిగే ఎన్నికలో కుంభం శ్రీనివాస్ రెడ్డి ఛైర్మన్?గా ఎన్నిక లాంచనం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో నల్లగొండ డీసీసీబీ కాంగ్రెస్ ఖాతాలో వేసుకోనుంది.

## పాస్ బుక్... ప్రమాణికం...

**మహబూబ్ నగర్ :** తెలంగాణలో రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. అలాగే రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలిపారు. రేషన్ కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసమే అన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు రోజుల్లో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి... రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రైతుల పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదన్నారు. అయితే బంగారంపై తీసుకున్న రుణాలు మాఫీ కావని సీఎం స్పష్టం చేశారు. పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ తర్వాత రైతుభరోసా ఇతర పథకాలపై దృష్టి పెడతామన్నారు. తెలంగాణ బడ్జెట్ ను వాస్తవ అంచనాలకు అనుగుణంగా రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంపై అసెంబ్లీలో చర్చించి కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ ముందుకు తెస్తామన్నారు. అసెంబ్లీలో చర్చించి డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, కేవలం పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో రెవెన్యూ పెరిగిందన్నారు. ప్రతి నెలా ఆర్టీసీకి రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఉచిత బస్సు పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేటు 30 శాతం నుంచి 80 శాతానికి పెరిగిందన్నారు. దీంతో ఆర్టీసీ నిర్వహణ నష్టాలు తగ్గాయన్నారు. గత అప్పులతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సదుపాయంతో టెంపుల్ టూరిజం పెరిగిందన్నారు. దీంతో జీఎస్టీ ద్వారా ఆదాయం పెరిగిందని సీఎం రేవంత్ తెలిపారు.

## హెరిటేజ్ సిటీగా వరంగల్



-మొదటిపేజీ తరువాయి

నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి టెక్స్‌టైల్ పార్క్‌కు కనెక్టివిటీ ఉండేలా రోడ్డుమార్గం ఉండేలా చూడాలన్నారు. స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. నాలాలు ఆక్రమణలకు గురవకుండా చర్యలు చేపట్టాలన్నారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. వరంగల్‌లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

**వరంగల్‌ను మరో హైదరాబాద్ చేస్తా.. రేవంత్ కీలక వ్యాఖ్యలు**

హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ 2050ని రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

స్మార్ట్ సిటీ మిషన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రింకింగ్ వాటర్ లైన్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వరంగల్ నగర అభివృద్ధిపై ఇక నుంచి ప్రతీ 20 రోజులకోసారి ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించి సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ తెలిపారు. వరంగల్లో డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని .. ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## గ్రేటర్ ఆస్తుల పరిరక్షణపై సర్కార్ ఫోకస్



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చాలా ఏరియాల్లో కోట్ల విలువైన భూములపై అక్రమార్కులు కన్నేస్తున్నారు. ఇటీవలే మియాపూర్‌లో రాత్రికి రాత్రే టెంట్లు వేసి ఆక్రమించడానికి ప్రయత్నించారు. అడ్డుకోవడానికి వచ్చిన పోలీసులపై దాడులకు తెగబడ్డారు. ఇదే కాకుండా జీహెచ్ఎంసీ పరిధిలో చాలా చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో సీఎం రేవంత్ సర్కార్ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా కమిషనర్ అసెట్స్ ప్రొటక్షన్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ పేరుతో ప్రత్యేకంగా విభాగాన్ని ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు ఉన్న అసెట్స్ ప్రొటక్షన్ లో విలీనం చేయనున్నారు. పరిధికి ఈవీడీఎంను విస్తరించనున్నారు. ఆస్తుల రక్షణ కోసం ముగ్గురు ఎస్పీ స్థాయి అధికారులు, 8 మంది డీఎస్పీలు, సీఐలు, డిప్యూటీ కలెక్టర్లు, జీహెచ్ఎంసీ వాటర్ బోర్డు, ఫైర్ అధికారులను ప్రభుత్వం కేటాయించనుంది. మొత్తం మూడు వేల మంది సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు చేయనున్నారు.

## చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ : కేటీఆర్



**హైదరాబాద్ :** చిరకాలం మా గుండెల్లో నిలిచిపోయే తమ్ముడు సాయిచంద్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గాయకుడు, మాజీ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలోవారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు కేటీఆర్.ల ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సాయిచంద్ మరణించి ఏడాది అవుతుందంటే ఎవరం నమ్మలేకపోతున్నాం. తన మాటతో, పాటతో అద్భుతమైన వాగ్దాటితో తెలంగాణ ప్రజలను ఉర్రూతలూగించిన అద్భుత కళాకారుడు సాయిచంద్. మన అందరి ఆప్తుడు.. చిరకాలం మా గుండెల్లో నిలిచపోయే తమ్ముడు. భవిష్యత్‌లో సాయి కుటుంబం కోసం ఎల్లవేళలా పార్టీ తరఫున ఆ కుటుంబానికి అండగా ఉంటాం. ఆనాటి నుంచి నేటి వరకు ఎలా అండగా ఉన్నామో భవిష్యత్‌లో కూడా ఉంటాం. సాయి జ్ఞాపకార్థం పాటల సీడీలు, సంకలనాలు, పుస్తకాలు తీసుకొచ్చిన సోదరులకు అభినందనలు. తమ్ముడి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను అని కోరుకుంటూ కేటీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## అధికారిక లాంఛనాలతో డి. శ్రీనివాస్ అంత్యక్రియలు

కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ శనివారం తెల్లవారుజామున కన్నుమూసిన విషయం తెలిసిందే. కాగా, డీఎస్‌కు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేలా తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రేపు (ఆదివారం) నిజామాబాద్‌లో డీ.శ్రీనివాస్ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నిజామాబాద్ బైపాస్ రోడ్డులోని సొంత స్థలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు డీఎస్ పెద్ద కుమారుడు, నిజామాబాద్ మాజీ మేయర్ సంజయ్ తెలిపారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**పెద్దపల్లి :** స్థానిక అమర్ చంద్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పెద్దపల్లి పట్టణ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొనీ లాటరీ పద్ధతిన 466 మంది లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేసి సంవత్సరన్నర కాలం గడిచిందని, తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లబ్ధిదారులకు ఇండ్లు కేటాయింపు చేయాలని ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నివాసయోగ్యంగా మార్చేందుకు విద్యుత్తు, త్రాగునీటి సరఫరా డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్, మొదలగు మౌళిక వసతులు 6.5 కోట్లతో పనులు మూడు, నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని, అప్పుడు లబ్ధిదారులు వారి ఇండ్లలో నివసించడానికి వెళ్లవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో మొదటి దశలో సొంత జాగా ఉన్న వారందరికీ ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, అనంతరం రెండవ, మూడవ విడతలో జాగా లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి కావాల్సిన నిధులను సైతం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తు న్నామని, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్తు పథకాలు అమలు చేశామని, 2 లక్షల రుణ మాఫీ ప్రక్రియ జరుగుతుందని, రాబోయే వానాకాలం నుంచి సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ మాట్లాడుతూ పట్టణంలోని రాంపల్లి, చందపల్లి వద్ద నిర్మించిన 484 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలో దరఖాస్తులు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం 466 మంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహిస్తున్నామని, లాటరీ పద్ధతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఈ ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేయడం జరుగుతుం దని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 మంది దివ్యాంగ లబ్ధిదారులకు గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇండ్లు కేటాయిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్ లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోవచ్చు : నిట్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి




**పెద్దపల్లి :** గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో సిరి ఫంక్షన్ హాల్ లో వరంగల్ లోని నిట్ లో పనిచేసిన ప్రముఖ విశ్రాంత ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి గారిచే పాఠశాలలోని 8, 9, 10 వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ఎవరు కూడా ఏ విషయంలోనైనా వంద శాతం పరిపూర్ణులు కారు అనీ, ప్రతి ఒక్కరికీ కొన్ని తెలియని విషయాలు కూడా ఉంటాయన్నారు. కానీ మనం కష్టపడి చదువుతూ ఆయా విషయాల పట్ల అవగాహన పెంచుకుంటూ, మన జ్ఞానాన్ని అభివృద్ధి పరుచుకునే అవకాశం మాత్రం ఉందన్నారు. ఈ క్రమంలో ఆయన థర్మో డైనమిక్స్ సూత్రాలను మన నిత్య జీవితానికి అన్వయిస్తూ చెప్పిన ఉదాహరణలు విద్యార్థులను ఆలోచింపజేసాయి. పిల్లలందరూ జ్ఞానాన్ని ఆర్జించాలనే ఒక తృష్ణతో నిరంతరం అభ్యసనం చేస్తూ ఉంటేనే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో విద్య పట్ల, తమ తమ లక్ష్యాల సాధన పట్ల ప్రేరణ కలిగించేలా చేయడానికి ఈ రోజు ప్రముఖ రసాయన శాస్త్ర రిటైర్డ్ ప్రొఫెసర్ ని మా పాఠశాలకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఆయన చెప్పిన విషయాలను అందరూ అవగాహన చేసుకొని, నిర్దేశిత లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని అల్లెంకి మహాలక్ష్మి కళ్ళకు గంతలు కట్టుకొని వివిధ వస్తువుల పేర్లు, రంగును కేవలం వాసన ద్వారా కనుగొని చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, రమేష్ బాబు, లింగేశ్వర్, రిజ్వాన్, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుబంధు పథకంపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ

### సభకు హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

**మంథని :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం రైతు బంధు పథకంపై ప్రత్యేక మహా సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సహకార శాఖ సూపరింటెండెంట్ సువర్ణ, మానిటరింగ్ అధికారి ముఫాసిర్ అహ్మద్, ఏఓ శ్రీకాంత్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పంట కాలానికి గానూ రూ.7500 చొప్పున రైతులకు ఆర్థిక సహాయం చేయుటకు గానూ సహకార సంఘ సభ్యులు, రైతుల నుండి అభిప్రాయ సేకరణ వ్రాత పూర్వకంగా తీసుకున్నట్లు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి తెలిపారు. ఐదెకరాల లోపు సీలింగ్ విధించి రైతు భరోసా ఇవ్వాలని కొంతమంది, 10 ఎకరాలలోపు ఇవ్వాలని మరికొంత మంది , గుట్టలు, ఎస్ఆర్ఎస్పి భూములకు ఇవ్వొద్దని ఇంకొంతమంది, గత ప్రభుత్వం ఇచ్చినట్లు ఇవ్వాలని, సాగు చేసిన భూ విస్తీర్ణానికే ఇవ్వాలని, 3ఎకరాలలోపు ఇవ్వాలని, ఐటి చెల్లించేవారికి, చిన్న రైతులకు ఇవ్వాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్ రెడ్డి, డైరెక్టర్ ఆకుల రాజబాపు, కొత్త శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, ఏఈఓలు శివకుమార్, మధుకర్, సుధీర్, సంఘ సభ్యులు, రైతులు, సంఘ
సిబ్బంది పాల్గొన్నారు.

## పిసి ఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పొడిగింపు

**హైదరాబాద్ :** కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలకు పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పిసి ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ నెలతో పిసి ఘోష్ కమిషన్ గడువు పూర్తవుతుంది. కాగా విచారణ కొనసాగుతున్నందున గడువును ఆగస్టు 31 వరకు పొడగించారు.విచారణకు హాజరైన మాజీ ఈఎన్సీలు, ప్రస్తుత ఈఎన్సీలు, సిఈలు, ఇతర ఇంజనీర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను పూర్తి వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని ఈ నెల ఆరంభంలో నిర్వహించిన విచారణ సందర్భంగా న్యాయమూర్తి పిసి. ఘోష్ ఆదేశించారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

### కాకినాడలో జులై 8 9 10 తేదీలలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు



**ఎమ్మిగనూరు:** ఎమ్మిగనూరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ విజేంద్ర మాట్లాడుతూ కాకినాడలో జులై 8 9 10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులకు చదువుతోపాటు రాజకీయాల పైన మరియు ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. కేవలం చదివే కాకుండా ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ సమాజంలో విద్యావ్యవస్థలో జరుగుతున్నటువంటి అవినీతిని వెలికితీయ దానికి, అవినీతి అక్రమాల పైన పోరాటాలు చేయడానికి ఈ శిక్షణా తరగతులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో విద్యారంగంలో వస్తున్న మార్పులపై సామాజిక ఆర్థిక రాజకీయ పరిస్థితులపై విద్యార్థులలో చైతన్యం నింపడానికి విద్యార్థుల శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల దృష్టిని ఆలోచించి తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిడిపి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలను ప్రస్తుతం అధికారంలోకి రావడంతో విద్యార్థుల హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. డిగ్రీ ప్రవేశాలను ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి ఆఫ్లైన్ విధానంలో కొనసాగించాలని పేర్కొన్నారు. పీజీ విద్యార్థులకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షను రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాల యాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని పిలుపుని చ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన వసతి దీవెన మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలువిడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. కాకినాడలో జరుగుతున్న శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సమీర్, అబ్దుల్ ఖాదర్, రయాన్, నరసింహులు, రవి, శివ,సురేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు

## ఎంసీ ఈ ఎం ఈ మెకానికల్ ఇంజనీరింగ్ స్నాతకోత్సవం


**సికింద్రాబాద్ :** భారత సైన్యానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ఎం సి ఈ ఏం ఈ ఇంజనీరింగ్ విద్యార్థులు వెన్నెముకగా నిలుస్తారని రెయిన్ బో ఆస్పత్రి చైర్మన్ రమేష్ కంచర్ల అన్నారు..సికింద్రాబాద్ మిలటరీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల 105 వ స్నాతకోత్సవ వేడుక అట్టహాసంగా జరిగింది. 22 మంది అధికారులు ఆర్మీ ఉన్నత అధికారుల చేతుల మీదుగా పట్టాలు అందుకున్నారు. రెయిన్ బో ఆస్పత్రి చైర్మన్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక రక్షణ సవాలనే ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణ అందించడం, నైపుణ్యాన్ని పెంచే విధంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పట్టభద్రుల కు,మెడల్ సాధించిన వారికి అభినందనలు తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని భారత సైన్యంలో మరింత గా వృద్ధి చేసి సైన్యాన్ని పటిష్ఠం చేస్తున్నట్లు తెలిపారు.క్రమశిక్షణ, కష్ట పడే తత్వం,దేశం పట్ల అంకిత భావం వారిలో మరింత స్ఫూర్తిని నింపిందని అన్నారు.సాంకేతికంగా అన్ని అంశాల్లో సైన్యానికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి వారిలో పరిజ్ఞానాన్ని మెరుగు పరుస్తున్నారని అన్నారు.భారత సైన్యాన్ని ప్రపంచంలోనే బలమైన సైనిక శక్తిగా మార్చడంలో వారి పాత్ర కీలకమని అన్నారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచం దూసుకెళ్తుందని,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో కూడా మంచి ఫలితాలు సాదిస్తున్నట్లు పేర్కొన్నారు.

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు - బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకులు రవిసింగ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాడుతానని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో రెడీమిక్స్ కంపెనీలో ఇద్దరూ యువకులు డ్రైవర్లుగా పని చేస్తున్నారు. అనివార్య కారణాల వల్ల ఉద్యోగాలు మానేయడంతో ఆ యువకులకు రావలసిన రెండు నెల వేతనాన్ని రెడీమిక్స్ కంపెనీ ఇవ్వకపోగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రవి సింగ్ ఇద్దరు డ్రైవర్ల పక్షాన పోరాటం చేసి వారికి రావలసిన వేతన బకాయిలు ఇప్పించారు. కాగా ఇరువురు డ్రైవర్లు రవి సింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి



**వాస్తవ నేస్తం,గుడిహత్నూర్:** మండలంలోని తోషం జిల్లా పరిషత్ సెకండరీ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పని చేసిన రాములు యాదవ్ పదవీవిరమణ శనివారం జరిగింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాములును సిబ్బంది శాలువ, పులామాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన డిఈఓ ప్రణీత మాట్లాడుతూ.. విధులు నిర్వహించిన చోట చేసిన సేవలకు గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, హెచ్ఎం గోపాల్ సింగ్ తిలవత్, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్ పర్సన్ అనూష, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును కబ్జా చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** పటాన్చెరువు లోని సీతారామపురం వెంచర్లో అక్రమంగా రోడ్డు కబ్జా చేసి ప్లాట్లగా ఏర్పాటుచేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రధాన రోడ్డును మూసివేయడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది తలెత్తుతుందని కాలనీవాసులు నిరసన తెలిపారు. ఇట్టి విషయంపై కాలనీవాసులు పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ కుమార్ లకు ఫిర్యాదు చేయగా శనివారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా.. రోడ్లను కబ్జా చేసి విక్రయించిన వారిపై అక్రమ కట్టడాలు కడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూత

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ కన్నుమూశారు. శుక్రవారం అర్ధరాత్రి ఉట్నూర్‌లోని తన నివాసంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుటాహుటీన కుటుంబసభ్యులు జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబసభ్యులు ఆయనను హైదరాబాద్‌కు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్లు పలువురు నేతలు సంతాపం ప్రకటించారు.మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ను పార్టీ నుంచి టీపీసీసీ సస్పెండ్ చేయడంతో.. ఆయన కూడా కాంగ్రెస్‌ను కాదనుకున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పిన రమేశ్‌రాథోడ్.. బీజేపీలో చేరిపోయారు. రమేష్ రాథోడ్ 2009లో ఆదిలాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2018లో ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేసి ఓడిపోయారు.షెడ్యూల్ తెగలకు చెందిన రమేష్ రాథోడ్, అట్టడుగు స్థాయి నుంచి రాజకీయ నాయకుడుగా ఎదుగుతూ వచ్చారు. ఆయనకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. అతను 1999లో ఖానాపూర్ అసెంబ్లీ స్థానం నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. 2006?2009 మధ్య కాలంలో ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన భార్య సుమన్ రాథోడ్ ఖానాపూర్ అసెంబ్లీ స్థానానికి 2009?2014 ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఖానాపూర్ అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు రమేశ్ రాథోడ్. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. జూన్ 2021 లో ఈటెల రాజేందర్ తోపాటు భారతీయ జనతా పార్టీలో చేరారు.రమేష్ రాథోడ్ మృతి పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అదిలాబాద్ ఎంపీగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా రమేష్ రాథోడ్ అందించిన సేవలు మరువలేనివన్నారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి రమేష్ రాథోడ్ ఎంతో కృషి చేశారని కొనియాడారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com